

# నేనూ ప్రేమించాను

అనూరాధ

"నిన్ను కాలేజీకి పంపించింది చదువుకోడానికిగాని, మొగుణ్ణి వెతుక్కోడానిక్కాదు."

"పెద్దవాళ్ళం ఇంతమంది ప్రాణాలతోవుండగా నీ పెళ్ళి నువ్వే కుదుర్చుకునేటంత ఖర్మ నీకేంపట్టిందేం?"

"నువ్వెంతో తెలివైనదాన వనుకున్నానే తిన్నారి!"

నాన్న, అమ్మ, అన్నయ్య వరసగా నిలబడి ఆ మాటలు మళ్ళీ మళ్ళీ అంటున్నట్లుగా అన్పిస్తోంది. అన్నయ్య ఊళ్ళోలేడు. అమ్మ, నాన్న రహస్య సమాలోచనలు జరిపీ, జరిపీ ఇప్పుడే నిద్రపోయారు. రఘును భర్తగా ఎన్నుకోవడం వాళ్ళనుకున్నంత తప్పుగా కనబడడంలేదు నాకు. వాళ్ళు ఎన్నికచేసి నా అభిప్రాయం అడిగేబదులు నేనే ఎన్నుకొని వాళ్ళ అంగీకారంకోసం అర్థిస్తున్నాను. ఇందులో నేను దోషిగా నిలబడవలసినంత మహాపరాధం ఏముంది? అందరి మనసులూ నొప్పిస్తున్నాను. నిజమే! ఎంతకోపం రాకపోతే నాన్న అంతమాట అంటారు! ఆ ఒక్కమాట తప్ప ఇంకేమీ అనలేదు. కానీ నేనంతకాని పని ఏం చేశాను? నా జీవన భాగస్వామిని నిర్ణయించుకొనే పాటి స్వాతంత్ర్యంలేదా నాకు? నాకొక వ్యక్తిత్వమంటూ ఏర్పడ్డాక మంచి చెడ్డలు నిర్ణయించుకొనే వయసు వొచ్చాక ఇంకా నన్నుశాసించాలనీ, నేను వాళ్ళ నిర్ణయాలకు కట్టుబడివుండాలనీ అనుకోవడం ఏమంత సమంజసమైనది? ఓహ్! ఏం చేస్తున్నాను! ఆవేశంతో పెద్దవాళ్ళ ప్రవర్తనలో లోటుపాట్లు విచారించడానికి తయారౌతున్నాను.

పెన్ను టేబుల్‌మీదపెట్టి కుర్చీలో వెనక్కువాలింది రాధ.

మల్లెలు, మొల్లలు, జాజులు, విరజాజులు చెరిగిపోస్తోంది వెన్నెల. తోడు వున్నవాళ్ళు తోడు లేకపోయినా విలవగలిగిన వాళ్ళూ ఆనందంగా ఏరుకుంటున్నారు. లేని వాళ్ళు రాధలా నిట్టూర్పులు విగిడిస్తున్నారు.

చిరుగాలి తాకి డికి రెండుపుటలూ వెనక్కి తిరిగాయి.

"ఇవాళ ప్రొద్దున్న మిన్నువిరిగి మీదపడింది. పద్మావుణ్ణు.పాడు పెళ్ళి తప్పుతుంది. నాకు ఎమ్మే చదవాలని వుందనీ, ఇప్పుడిప్పుడే పెళ్ళి చేసికోవనీ చెప్పేస్తే? ఒప్పుకుంటారా? అందరూ కలసి "చిన్నపిల్లవు నీకేం తెలుసంటే?"

"చదివింది చాల్లే ఎమ్మేలేదు గిమ్మే లేదు" అని అనరుకానీ, అంటే" నా ప్రమేయంలేకుండానే ఓ"...." (ఎ విశేషణం వాడాలో సరిగ్గా తెలీడంలేదు) తీసికొచ్చి నా మెడకుకట్టేస్తే, కాదు, కాదు నా మెళ్ళో ఓకాడు (అవును, ఇష్టంలేకపోతే ఒట్టికాడే. మళ్ళీ మాట్లాడితే, పాము అంటాకూడా) కట్టించేస్తే? ఆ తర్వాత ... జగద్రక్షకా! అంతటి రోజు రాకుండాకాపాడు. అయినా ఎమ్మే చదివేవంకతో పెళ్ళి తప్పించుకోవడం వల్ల నాకువొచ్చేలాభమే(విటి? రెండేళ్ళు పోయాకైనా చచ్చినట్టు పెళ్ళిచేసికొని తీరాల్సిందేగా! అప్పుడైనా నేను రఘునే చేసికొంటానని చెప్పాల్సిందేగా! అది చెప్పలేక పెళ్ళివాయిదా వెయ్యడమెందుకు?

నాన్నగారితో చెప్పెయ్యాలి. "ధైర్యే సాహసేలక్ష్మీ" అని ధైర్యం చెప్పుకోవాలి. పిరికితనం మహచెడ్డది; చెడు స్నేహంలాగే దానినికూడా వదలి

పెట్టాలి అని నీతులుగరపాలి. అందరి లోకీ అధికంగా మోసపోయేవారు ఆత్మ వంచకులేనే అమ్మడూ అని సూక్తులు గురుచేయాలి. ఇంత ఉపోద్ఘాతంతో, ఉపదేశంతో మనసు గట్టిపరచుకొన్నాక నాన్నగారితో చెప్పాలి. ఏమని? "నేను రఘునే పెళ్ళిచేసికొంటానూ!" అని. నెమ్మదిగా అడగాలి. నాన్నగారు కోప్పడితే నేనూ రెచ్చిపోతే పని చెడిపోతుంది. వెధవది! మనసే చెడిపోయింది. అడిగితే ఏమంటారో? సీరియస్‌గా వ్రాద్దామన్నా కుదరడంలేదు. ఇలా వ్రాసుకుంటూపోతే, చాలా రిలీఫ్ ఫీలవుతున్నాను. ప్చ్! ఏమిటో!

"నట్ట నడిసంద్రాన ...." నిజం! నేనూహించుకున్న తీరం చేరుతానా?"

నిన్న వ్రాసినడైరీ అది.

కళ్ళు బరువుగామూతలు పడుతుంటే డైరీ, పెన్ను తీసికొని లేచి నిలబడింది. ఆ డైరీలో పేజీలు వెన్నెలతో చేసినట్లు ఆ పేజీలలో నిండిన అక్షరాలు పువ్వులు పరిచినట్లూ కనిపిస్తాయి రాధకు.

ఈ ఏడు జనవరి ఒకటిన రఘు స్వయంగా ఆ డైరీనూ, పార్కరు పెన్నూ, ఆకులతో వున్న అయిదు గులాబీరంగు గులాబీపువ్వులు రాధకిచ్చి, గొంతు ఎప్పటికంటె అందంగా అదోలామార్చి అన్నాడు "ప్రతి చిన్న విషయమూ అమూల్యంగా మనసులో పదిల పరచుకోవడం నీ కలవాటుగా, ఇప్పుడామనసు నీ దగ్గర లేదు. ఇక ఎప్పటికీరాదు. అందుకని మనసుకు ప్రతిబింబంలా వుండవలసిన డైరీ ఇస్తున్నాను. ఈ గులాబీపువ్వులు రాగార్ద్ర నేత్రాలతో నువ్వు చూసినంతకాలం ఇవి వాడిపోవు. నీ దగ్గరవున్న ఎన్నో గులాబీలలో ఒక్కటికూడా నాకివ్వక పోయినా ఇవిమాత్రం తీసికో! అయితే ఇవి చెట్టునపూశాయి! అవి...."

అడుగులు తడబడుతుంటే మంచం మీద వాలింది రాధ.

రఘు "నీ మనసు నీదగ్గరలేదు" అని గుసగుసల గొంతుతో అంటుంటే నిజమే అవ్వొచ్చు, అలా ఇచ్చెయ్యాలి కాబోలు" అనుకున్నదా పిల్ల.

"మనసుకి ప్రతిబింబంలా వుండవలసిన డైరీ ఇస్తున్నాను" అంటే మురిసిపోయింది. కానీ, మాణిక్యంలాంటి మనసుకు ప్రతిగా మనసివ్వక డైరీ ఏమిటి?" అని అడగలేకపోయింది బావుంది! అయినా అడిగిమాత్రం ఏం లాభం? ఆడపిల్లల మనసుకైతే కనపడే ఖరీదులేదు కానీ, అబ్బాయిల మనసు పుచ్చుకోవాలంటే కనీసం ఇప్పించుకోవాలనుకొంటే ఎంతఖర్చో! అదీ, ఇదీ! ఆఁ ....

* * *

"తల్లి ఒడిలోన, తలిరాకు తల్పమందు పవళించిన విరిబాలలను "ఎంత దయలేని వారు, మీ ఆడువారు" అని అవి నిందిస్తుంటే తుంపి సజ్జలో వేస్తున్నాను. ఎందుకో తలఎత్తి చూసేసరికి


తెలంగాణకు రాష్ట్ర ప్రతిపత్తి ఎందుకు?
ఆ ప్రాంతానికి జరిగిన అన్యాయాలేమిటి?
12 సంవత్సరాలనుండి తెలంగాణ నాయకులు, ప్రాంతీయ సంఘం ఏమిచేశాయి?
శ్రీ ఆదిరాజు వెంకటేశ్వరరావు, శ్రీ బి. యస్. యస్. రామచంద్రరావు ఆంధ్ర ప్రాంతానికి చెందిన మరొక విద్యార్థిని సంపాదకత్వాన వెలువడిన

తెలంగాణ పోరాటం" చదవండి

సమితి అంతరంగిక వివాదాలుకూడ యిందులో క్షుణ్ణంగా చర్చించబడినవి. సుమారు 50 కర్ట్యూన్ లాఠీచార్జీ, ఫైరింగ్ ఫోటోలతో

200 పేజీల పుస్తకం వెల : మూడు రూపాయలు

కాపీలకు, 25 శాతం మినహాయించుకొని ఖరీదు ముందుగా పంపాలి.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు

విజయవాడ
నవోదయ పబ్లిషర్స్

శ్రీ వి. శ్రీహరిరావు
4-1-982, ఆబిద్‌రోడ్
హైదరాబాద్ - 1



STATE BANK OF INDIA

*Your valuables are safe in*

**STATE BANK'S SAFE DEPOSIT LOCKERS**

Lockers of various sizes are available at

STATE BANK OF INDIA
HYDERABAD LOCAL HEAD OFFICE
**Bank Street, HYDERABAD**

వంటింట్లో నిలబడి అమ్మతో మాట్లాడుతూ కనిపించేడు అన్నయ్య.

స్కూలుదిగి గబ, గబావెళ్ళి "ఎప్పుడొచ్చావురా?" అని ఇంతమొహం చేసికొని పలకరిస్తే "ఇప్పుడే" అని పొడిగా అవేసి అమ్మతో మాటల్లో పడిపోయాడు. రఘును ప్రేమించిన మహాపాపానికి ఫలం కాబోలు ఇది! కనీసం అన్నయ్యేనా నన్ను సపోర్టు చేస్తాడనుకున్నాను.

వాడుకూడా వాళ్ళల్లో చేరిపోతే...."

అడుగుల చప్పుడవగా వ్రాత మధ్యలో ఆపి తలఎత్తి చూసింది రాధ. లోపలికివచ్చి తలుపుదగ్గరగా వేస్తున్నాడు చంద్రం. డైరీమూసి లేచి నిలబడి "రా" అన్నది. వొచ్చి కుర్చీలో కూర్చున్నాడు చంద్రం అతడికెదురుగా టేబిల్‌మీద మోచేతులాన్చి అరచేతుల్లో మొహం పెట్టుకొని కూర్చున్నది రాధ.

పేపర్ వెయిట్ ఇటూ, అటూ జరుపుతూ సంభాషణ మొదలు పెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు చంద్రం.

చివరికి రాధే నెమ్మదిగా అడిగింది "నువ్వు రఘు దగ్గరికి వెళ్ళావుకదూ!"

"నీకెలా తెలుసు?"


"అలా అనుకున్నాను."

"ఊఁ వెళ్ళేను చూశేను. మాట్లాడదామనుకొనీ మానేశాను. ఎందుకో అతనితో మాట్లాడాలని కూడా అనిపించలేదు."

తలదించుకొన్నది రాధ.

"అతడిలో ఏంచూసి నువ్వింత పట్టుబడుతున్నావో అర్థం కావడంలేదు. అందంగా వుంటాడా అంటే అతి సామాన్యమైనరూపం. పోనీ చదువుకున్నవాడా అంటే ఇంటరు రెండుసార్లు తప్పి విసుగెత్తి మానేశాడని నువ్వే చెప్తున్నావు. చేసేది నూరు రూపాయలు వొచ్చే ఉద్యోగం. అదికూడా ఎప్పుడుపోతుందో చెప్పలేం. అవసరంలో ఆదుకొందుకు ఆస్తిపాస్తులేం లేవు! ఇవి మనకు తెలిసిన వివరాలు తెలీని రహస్యాలు ఇంకెన్ని వుంటాయో! పోనీ, చిన్నారి, ఈ ఒక్కమాటా చెప్పు. అది కలలో కూడా అసంభవమే అనుకో అయినా ఇలాంటివాటిని మేం తీసికొస్తే "నన్ను అవమానిస్తున్నారు." అని కళ్ళనీళ్ళు పెట్టుకొనేదానివా కాదా?"

తలఎత్తి ఒకసారి అతడివంకచూసి నెమ్మదిగా అన్నదిరాధ "మీరెవ్వరూ ఊహించనైనా ఊహించని మంచి మనసు తనలో చూశాను నేను. జీవితం



సాఫీగా గడచిపోవడానికి అదిచాలు. కొల్లలుగా డబ్బే అక్కర్లేదు. ఆ డబ్బు ఇచ్చే సుఖాలనూ మీరు కొనితెచ్చే మొగుడివల్ల సాటివారిలో లభించే అంతస్తునూ, రఘుకోసం సులభంగా త్యాగం చెయ్యగల్ను." చిత్రమైన ఓ మెరుపు రాధ కళ్ళల్లో మెరిసింది.

చంద్రం మొహం ఎర్రబడ్డది.

"బావుంది చిన్నారీ, నువ్వు ప్రేమించటమేకాదు, త్యాగం కూడా చెయ్యగలవన్నమాట!

అతడు నువ్వంటే ప్రాణం పెడుతూ మాట్లాడతాడు కాబట్టీ, మీరిద్దరూకలిసి రెండుమూడు సార్లు బీచికి, నాలుగైదు సార్లు సినిమాకి వెళ్ళారు కాబట్టి నువ్వతడిని ప్రేమించాలి. ప్రేమిస్తున్నావు కాబట్టి పెళ్ళిచేసుకోవాలి. పెళ్ళిచేసికోవాలంటే త్యాగం చెయ్యాలి. జ్వరం వొచ్చినవాళ్ళకు తలనొప్పి వొచ్చినంత సహజంగా, ప్రేమించేవాళ్ళకు త్యాగబుద్ధివుండాలి. అందుకని నీవా మహత్తరగుణం అలవరచుకొన్నావు!" అన్నయ్యా!

"లేకపోతే, ఏమిటి చిన్నారీ! అరు నెలల క్రితం వరకూ అతడెవరు? నువ్వెవరు? అతడిని నువ్వు పెళ్ళిచేసుకొంటే ఇంకో ఆరు నెలలతర్వాతకూడా ఇదే ప్రశ్న వేసికోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందేమోనని భయంగా వుంది."

ఆ స్వరంలోని ఆర్ద్రతకు కరగిపోయింది రాధ.

"నీకు తెలీదన్నయ్యా, రఘు చాలా మంచివాడు. నన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నాడు."

"ఈ ప్రేమపిచ్చి నీకింతగా తలకెక్కిందనుకోలేదు.


లోనో అగాధంలో పడబోతున్నట్లు కన్పిస్తున్నావు. అందుకే ఇంతచెప్పేను.

చంద్రం లేచి నిలబడుతుంటే ఒకసారిచూసి ఊరుకున్నది రాధ. అతడు వెళ్తుంటే పిలవబోయి ఆగిపోయింది. గుమ్మం వరకూవెళ్ళిన చంద్రం అక్కడ ఆగి అన్నాడు." రఘుతోనా సమావేశం గురించి నీకేమీ చెప్పలేదుకదూ! నేను అతడి గదికి వెళ్ళేసరికి అతడు అద్దెకు తెచ్చుకున్న డిటెక్టివ్ చదువుతూ, దోసెడు చిల్లర ముందు పోసుకుని పేకాడుతున్నారు. ఒకసారికాదు. మూడుసార్లువెళ్ళినా అదేస్థితిలో వున్నాడు. బహుశః ఈసంగతి నీకూ తెలిసేవుంటుంది. తెలిసీ. క్షణికమైన ఆకర్షణని, చెడులో మంచిచూడగల శక్తిగా ఊహించుకొని మురిసిపోతున్నావ్! పోనీయ్. ఆ స్థితిలో అతడినీ అతగాడి స్నేహబృందాన్ని చూశాక మాట్లాడబుద్ధికాక గదిబైటనించే వొచ్చేశాను. నేను ఇలా మాట్లాడితే నీకు కోపం, బాధకలుగుతాయని తెలుసు. కనీసం అప్పైనా నీ మనసు మార్చగలిగితే చాలు

ప్రతిఘటనవల్ల రాధలో పట్టుదల మరింత ఎక్కువైంది. ఇంట్లోని మిగతా ముగ్గురూ ఒకపక్షమైనట్టూ తను ఒక్కత్తే పోనీ ఓపనిచెయ్యి. త్యాగం చేసేటప్పుడు అది ఎలాటిదైతేనేం? ప్రేమికుడికోసం ఆత్మీయులనూ, అంతస్తులనూ త్యాగం చేసే బదులు వాటికోసం ప్రేమికుణ్ణే త్యాగంచెయ్యి. అవి త్యాగాన్ని భరించలేనంత అల్పమైనవంటావా? ఫర్వాలేదు దొంగదేవుడికి భజంత్రీ పూజట భగ్నప్రేమికులూ గొప్పవాళ్ళేగా?"

"అన్నయ్యా. ఏమిటా హేళన? నీ కిష్టం లేకపోతే నాకేమీ సాయం చెయ్యకు. అంతేకానీ అనవసరంగా...."

"నోరు జారవొద్దంటావ్, చిన్నారీ నిన్నింతగా హేళనచేసేముందు నేను పడినబాధ నీకర్థంకాదు. నువ్వు పెద్దదానివైపోయావు. నేను నీకు మంచీచెడ్డా చెప్పడానికేకాదు, ఆఖరికి చిన్నారీ అని పిలవడానిక్కూడా వీల్లేనంత పెద్దదానివైపోయావు. నీజీవితం తీర్చిదిద్దుకోడంలో మా సహాయం అత్యనవసరంగా అనిపించింది నీకు. నీకునువ్వు అమాంతం ఎదిగిపోయినట్లు మామూలు మనుషులకంటె ఎత్తుగా వున్నట్లు కనిపించినా, మాకుమాత్రం మామూలుగా - ఇంకా చెప్పాలంటే ఎత్తైన కొండఅంచున వున్నట్లు, ఏక్షణం ఒక పక్షమైనట్లు ఊహించుకొని పోరాటం కొనసాగించడానికే నిశ్చయించుకున్నదా పిల్ల.

"ఇంతగొడవా అయ్యాక ఇంకా దాపరికం దేనికని మరోసారి స్పష్టంగా తేల్చి చెప్పేశాను" రఘుని చేసికోనివ్వక పోతే పెళ్ళే మానేస్తానని."

ఇంతకంటె రాదూ, అన్నంతకోపం వొచ్చేసింది అమ్మకీ, నాన్నగారికీ కళ్ళు ఒత్తుకుంటూ కూర్చోవడం తప్ప అమ్మ ఏమీ మాట్లాడలేదు. నాన్నగారుమాత్రం అన్నారు" నీకంతముచ్చటగా వుంటే వాణ్ణేచేసుకో, కానీ మమ్మల్ని మరిచిపో, అలాంటివాణ్ణి అల్లుడని చెప్పుకుంటూ తలెత్తుక తిరగడం నావల్లకాదు" అని ఏంచెయ్యను?నాన్నగారి మాటకుతిరుగుండదు. రఘుని పెళ్ళిచేసికొంటే అమ్మా, నాన్నా. అన్నయ్యా మరి కనిపించరు. వీళ్ళే కావాలనుకొంటే రఘుని వదులుకోవాలి. అంతకంటె ప్రాణాలు తీసికోవడం తేలిక. ఇప్పుడప్పుడే ఏదీ నిర్ణయించుకోలేను. పిచ్చిఎక్కినట్లుగా వుంది. కొంత టైం కావాలి. నిన్నరాత్రి మనసు బాగుండక డైరీ రాయ లేదు. అదే ఇవాళ పొద్దున్న రాస్తున్నా."

అర్థంకాని ప్రశ్నపత్రం పుచ్చుకొని పరీక్ష హాలులో కూర్చున్న విద్యార్థి స్థితిలావుంది రాధ పరిస్థితి. ఇంట్లో ఎవరూ సరిగ్గా మాట్లాడరు. అసలు మాట్లాడించడానికి ఆ పిల్లకే మొహం చెల్లడంలేదు. చదివినంతసేపు ఏ నవలో చదవడం లేకపోతే హాయిగా మంచంమీద పడుకొని ఈ అడ్డంకులన్నీ తీరిపోయి తనూ రఘూ హాయిగా వున్నట్లు ఇష్టం వొచ్చినట్టు కలలు కనడమూ! అదీ ఎంతో కాలం సాగలేదు. ఓ రోజు నాలుగు వైపులా పసుపు పెట్టి వున్న కవరు వొచ్చింది.

రాధా,

నీ అమర, విమల, నిస్వార్థప్రేమను గురించి సుధతో చెప్పానని నీకు కోపం వొచ్చి నాతో మాట్లాడకం మానేసి ఆ స్టేట్ కంటిన్యూ చేస్తూనే మీ ఊరు వెళ్ళిపోయావు నీ నిక్షిప్త ప్రేమను నిర్భయంగా వెల్లడిచెయ్యడం నాదే తప్పు

# స్వేచ్ఛా ప్రియుడు

నెల్లుట్ల వేంకటేశ్వరరావు

మనిషిగా పుట్టాను
మనిషిగానే బ్రతకనివ్వండి !
మతాల సంకెళ్ళతో బంధించకండి
కులాల గొలుసులను బిగించకండి
కుత్సితాల, కుట్రల, కుయుక్తుల
కషాయం చేసి నాకు త్రాగించకండి !
విషాదాల వలయంలో కిడ్చకండి !

ఆకాశంలాగా అందరి ఆస్తినయ్యీ
అర్కబింబంలాగా అందరికీ ఆప్తుణయ్యీ
హద్దులులేక సాగే పవనకిశోరం లాగా
అందరినీ అలరించే సుమ సౌరభం లాగా
నన్ను దశదిశలా సాగిపోనివ్వండి

మంచికీ మమతకు వారసుడుగా ;
మానవాళి కంతకు బంధువుగా ;
నాజీవితాన్ని సాగిపోనివ్వండి

నవసమాజ నిర్మాణ కార్యక్రమంలో ;
నన్నూ ఒక ఇటుకగా నిలవనివ్వండి !

యువలోకపు చైతన్య గీతికలో ;
నన్నూ ఒక గొంతుగా పలకనివ్వండి !
ప్రవహించే అభ్యుదయ భావ స్రవంతిలో ;
నన్ను ఒక బిందువుగా దొరలనివ్వండి ! !

కనక "దోసము కలైనా వలన, దోసిలి యొగ్గితి ఏలుకొమ్ము" అని అర్థిస్తూ ఆరు అరఠావుల ఉత్తరం వ్రాస్తే జవాబైనా వ్రాశావుకాదు. పోనీలే, "ప్రేమికులు బహుకార్య మగ్నులు" అని సరిపెట్టుకునేటంతలో నీకీ శుభవార్తతో ఉత్తరం వ్రాయాల్సి వొచ్చింది. ఇది శుభవార్త అంటే నువ్వు ముందర చేతిలో వున్నది నా మీదకు విసిరేసి ఆ తరవాత ఎర్రబడ్డ మొహం పక్కకు తిప్పుకొని, ఆనక, మునిపంటితో అడుగు పెదవి సున్నితంగా నొక్కుకుని ఇహ ఆగలేక తీగెల్లాంటి వేళ్ళతో కమలంలాంటి మొహం కప్పుకొని కన్నీళ్ళు కారుస్తావు. నీ అలాంటి సితి చూసి నేను సంతోషించడం తప్పనిసరి అవుతోంది. కర్ణుడు తనకు ఇంద్రుడిచ్చిన శక్తిని ఘటోత్కచుడిమీద ప్రయోగించినప్పుడు అందరూ హాహాకారాలు చేస్తే కృష్ణుడు ఆనందించలేదూ ! అలాంటిదే నా సంతోషమూనూ ! నువ్వు. ఎక్కబోయే విరిగిన నావలో మరో ఆడపిల్ల ఎక్కేసి సముద్రయానం మొదలుపెట్టిందిలే ! ఈ అన్యాయానికి ఆడపిల్లగా బాధపడినా, నీ స్నేహితురాలిగా సంతోషిస్తున్నా ! మరి సెలవా ?

సుజాత.

* * *

"ఈ వీణ మోగదు
ఈ పయనం సాగదు
ఎవరికి కానీ, ఏకాకిని నేను
శిథిల హృదితో ఇక బ్రతుకగలేను"

అని డైరీలో వ్రాసుకొన్నది. ఎన్నో రాత్రులు నిద్రపోకుండా, చుక్కలు లెక్కపెడుతూ, దుప్పటి దారాలు తెంచుతూ గదిలో నిట్టూర్పులు వించుతూ గడిపింది. బొత్తిగా తినడం మానేస్తే గోలపెడతారని కన్నీళ్ళతో అన్నం కలిపి పారేసింది. నూనెలేని నొక్కుల జుట్టుతో, నలిగిపోయిన తెల్లని ఖటావ్ వాయిల్ చీరతో పరధ్యానంగా కూర్చుంటోంది. "అదేమిటే, పాపిడి అన్నీ వొంకర్లు తిరిగిందీ" అని తల్లి అడిగితే నా బతుకే వొంకర అందామనీ, "ఎప్పుడూ తెల్లబట్టలే కడుతున్నావేమిటోయ్ ?" అని ఎవరేనా పాతస్నేహితులడిగితే "ఇదివరకు అనురాగంతో మనసు నిండినపుడు ఇంద్రధనుస్సులాంటి బట్టలు కట్టేదాన్ని. ఇప్పుడు అనురాగం ఆవిరైపోయి, మనసు బాధపడే ఓపిక కూడా లేక ఆరిపోయిన కొవ్వొత్తిలా వుండిపోయింది. అందుకని ఈ తెల్లబట్టలు అని లోపల అనుకొని పెకిమాత్రం అమావాస్య రాత్రి నీలికలువ విచ్చినట్లు నవ్వి ఊరుకోవా


**VENKATRAM PAPER PRODUCTS (p) LTD.,**

***Narayanaguda, HYDERABAD - 29***

Phone: No. 45061

***SPECIALISTS IN***

Offest Colour Printing of Posters, Lables Calenders, Wrappers Etc.,
The first of its kind in HYDERABAD CITY

**VENKATRAMA & Co.,**

వేంకట్రామ

**VIJAYAWADA** **SECUNDERABAD**

**HYDERABAD** **MADRAS**

గ్రంథమాల

***Premere Educational Publishers, Book sellers And Stationers***

లను కొన్నది. కానీ ఆ అవసరం రాలేదు. పొగడ చెట్టుక్రింద కూర్చుని మల్లెమొగ్గలు తట్టబోయి నలిపేసి

"మల్లెలలో మృదుత్వమెందుకు ?"
బంధిత బాలకు మనసెందుకు ?"

అని తనే అనుకున్నది కానీ ఎవరూ "మాసిన చీర దాల్చి పొగడ మ్రాకుల రెమ్మలనీడ........" అని ప్రశ్నించ లేదు.

మెడలో వున్న ఒంటిపేట ముత్యాల హారం ముచ్చటగా మెలివేస్తుంటే "తెగిపోతుందేవ్" అని తల్లి హెచ్చరించిందేకాని స్నేహితురాళ్ళెవరూ. "ఈ సుకుమార పున్నిశల కృష్ణుడొసంగిన పుష్యరాగ పుంబూసల దండ...." అని పరామర్శ చేయలేదు ! ఆఖరికి ఆ "చామనచాయ వాడి" సంగతి ఇంట్లో ఎత్తడమే మానేశారు. తల్లి ఒడిలో తలదాచుకొనే ధైర్యం లేని రాధ చదువులతల్లి ఒడిలో తల దాచుకొన్నది. ఆమె పెళ్ళి ప్రస్తుతానికి వాయిదా వేసి ఎం. ఏలో చేర్పించారు.

*   *   *

రెండేళ్ళ తర్వాత........

"ఎక్కడివాడొ యక్ష తనయేందు
వసంత, కంతు, జయంతులన్
చక్కద
నంబులన్ గెల్వగ జాలినవాడు...."

రాధ డైరీలో కొటేషన్ ఇచ్చుకోవడం పూర్తికాకుండానే "ఆ నెక్లెస్ డిజైన్ ఇస్తానన్నావుట వేశేవా ?" అంటూ లోపలికి వొచ్చేడు చంద్రం. ఏటో గుర్తొచ్చి తట్టతట లాడింది రాధ హృదయం. చెల్లెలి పరధ్యానం అందంగా అర్థంచేసికొని వెళ్ళిపోయాడు చంద్రం. రెండేళ్ళక్రితం ఇలాగే అన్నయ్య రావడం తను రఘును ప్రేమించడాన్ని హేళన చెయ్యడం గుర్తు వొస్తోందా పిల్లకు. గదిలోంచి లేచి హాల్లోకి వొచ్చింది

తల్లి అంటోంది "ఆ అబ్బాయి పెళ్ళి చేసికొని దీని నెత్తిన ఇన్ని పాలు పోశాడు లేకపోతే ఇది ఇంకా ఆ ప్రేమ పిచ్చిలో పడి బతుకు బండలు చేసికొనేదే ! ఆ పిల్లవాడు వేరే పెళ్ళి చేసికోవడంతో మాట్లాడక దారికి వొచ్చింది."

తిన్నగా పోయి ఎందులోనన్నా దూకుదామనిపించింది రాధకు. ముందర ఓ అబ్బాయిని ప్రేమించానని పెళ్ళి, త్యాగం అంటూ నానా హంగామా చేసి ఏదీ కుదరక తాటాకుమంటలా ఆరిపోయి ఇప్పుడు పెద్దవాళ్ళు తెచ్చిన ఓ దీపాన్ని బుద్ధిగా పెళ్ళాడబోతూంది ! ఈ సంగతి అమ్మవాళ్ళు అనుక్షణం అనుకుంటూనే వుంటారు. చెప్పుకుని నవ్వుకుంటూనే వుంటారు. అంత ప్రమాదం తప్పినందుకు అనుక్షణం సంతోషిస్తూనే వుంటారు. ఎంతసిగ్గుచేటు ! క్షణికమైన ఆకర్షణకు లోనై ఎంత బుద్ధితక్కువగా ప్రవర్తించింది తను ! ఒళ్ళు భగభగ మండిపోతోంది. ఎలా ? ఎలా ?

*   *   *

ఆ ఆకర్షణ పక్కనించి తప్పించుకొని వెళ్ళిపోతారు తెలివైనవాళ్ళు. దానిలో పడి నాశనమైపోతారు తెలివితక్కువవాళ్ళు. దాని ప్రభావానికి ఉక్కిరిబిక్కిరై కొంత కాలానికి ఊపిరి తీప్పుకొని "ఫర్వాలేదులే సహజం" అని సరిపెట్టుకొంటారు గడుసువాళ్ళు.

దాన్నించి తప్పించుకొన్నా తరవాత దాన్ని తలచుకొని కుమిలిపోయి "ఛ ! ఎంత తెలివితక్కువపని" అని అంతకంటె తెలివితక్కువపని చేయడానికి తయారౌతారు అమాయకులు.

మహాప్రవాహమే కాదు మురికికాలువ కూడ ప్రాణాలపహరించగలదు. అమ్మి చూడకుండా గేటు దాటి రోడ్డుమీద పడ్దాం అనుకొని తప్పటడుగులు వేస్తూ సైడ్ కాలవలో పడే పసివాళ్ళ లాంటి వారే అభ్యుదయ మార్గానీ పయనిస్తున్నా మనుకొనేవారు.

లేకపోతే నిజం కాకమెతే రఘుని ప్రేమికుడిగా మరిచిపోయి మరొహారిని నిశ్చింతగా పెళ్ళాడుతున్న నేను పాత కథ గుర్తుతెచ్చుకుని అభిమానపడి రాత్రికిరాత్రి ప్రాణాలు తీసికోవడమేఁవిటి ?

పది రోజుల్లో మధురంగా సన్నాయి మ్రోగవలసిన ఈ ఇంట్లో "చిన్నారీ" అన్న ఆక్రందన వికటంగా నవ్వడమేఁవిటి ? ★

